# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## <u>టెండరు నోటీసు (గ్రౌండ్ బుకింగ్)</u>

నెం.02/797(01)/2026-డిపిటిఓ(జి)

జిల్లా ప్రజా రవాణాధికారి వారి కార్యాలయము,
గుంటూరు::తేది.10.06.2026.

ఏ.పి.యస్.ఆర్.టి.సి, గుంటూరు జిల్లాలోని ఈ దిగువ తెలిపిన డిపోలలో గల టెండర్ల యందు కమీషన్ పద్ధతిలో టిక్కెట్లు ఇచ్చుటకు ఏజెన్సీ నుండి మరియు వ్యక్తుల నుండి నిర్ణీత ఫారంలలో సీల్డు టెండర్లు కోరడమైనది.

| క్రమ సంఖ్య | డిపో | పాయింట్ | పనివారల సంఖ్య |
|---|---|---|---|
| 01. | గుంటూరు-1 | ఎన్.టి.ఆర్ బస్ స్టేషన్ | 8 |
| | | వారధి | 4 |
| | | పి.యన్.బి.యస్, విజయవాడ | 8 |
| 02. | తెనాలి | తెనాలి బస్ స్టేషన్ | 3 |
| | | వారధి | 3 |
| | | నందివెలుగు | 2 |
| | | **మొత్తము** | **28** |

01. పనులు నిర్వర్తించుటకు గాను నియమింపబడు వ్యక్తుల యొక్క వయస్సు 18 సం.లు తగ్గకుండా మరియు 60 సం.లు మించకుండా ఉండవలెను.

02. ధరావత్తు పైకము రు.3,00,000/- డి.డి రూపములో ఏదేని జాతీయ బ్యాంక్ నుండి Public Transport Department, Govt. of A.P, Guntur వారి పేరు మీద తీయవలెను.

03. ధరావత్తు పైకము డి.డి ని పూర్తి చేసిన టెండరు ఫారముతో జతపరచి జిల్లా ప్రజా రవాణాధికారి, గుంటూరు వారి కార్యాలయములో ఏర్పాటు చేసిన టెండరు బాక్స్ నందు వేయవలెను.

04. పై టెండర్లకు సంబందించిన టెండరు ఫారములు/దరఖాస్తులు గుంటూరు జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయము నందు ఉదయము గం.10.00 నుండి సాయంత్రము గం.05.00 ల మధ్య ది.22.06.2026 నుండి ది.01.07.2026 వరకు ఆఫీసు పని వేళలలో రు.1,770/- లు చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారములు ది.02.07.2026 ఉదయము గం.10.30 ని.ల నుండి మధ్యాహ్నము గం.2.00 ల వరకు జిల్లా ప్రజా రవాణాధికారి, గుంటూరు వారి కార్యాలయము నందు నిర్దేశించిన టెండరు బాక్స్ నందు వేయవలెను. అదే రోజు మధ్యాహ్నము గం. 3.00 లకు టెండరుదారుల సమక్షములో తెరువబడును.

.... 2

నెం.02/797(01)/2026-డిపిటిఓ(జి)

05. ధరావత్తు సొమ్ము డి.డి లను జతచేయని టెండరు ఫారములు మరియు అసంపూర్తి టెండరు ఫారములు అంగీకరించబడవు.

06. టెండరు పొందిన వారి యొక్క దరావత్తు పైకము సెక్యూరిటీ డిపాజిట్ గా మార్చబడును.

07. టెండరు ఫారములు ఎవరి పేరు మీద తీసుకొంటే వారి పేరుతోనే టెండర్లు వేయవలెను. లేనిచో, ధరావత్తు పైకము రద్దు చేసి టెండర్లు తిరస్కరించబడును.

08. అన్ని విషయాలలో సమానమైన ఒకరి కన్నా ఎక్కువ మంది ఒకే కమీషన్ విలువ సూచించినప్పుడు కమిటీ నిర్ణయించుకొంటే లాటరీ పద్ధతిన టెండర్లు నిర్వహించి కేటాయించబడును.

09. ఏ విధమైన సంజాయిషీ ఇవ్వవలసిన అవసరము లేకుండా టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని ఏ.పి.యస్.ఆర్.టి.సి సంస్థ అధికారులకు పూర్తి అధికారములు కలిగియున్నవి.

10. నిర్ణయించిన పనులకు సంబందించి విధులు-నిబంధనలు టెండరు ఫారముతో పాటు ఇవ్వబడును.

11. టెండరు లబ్దిదారుడు అనుమతి పత్రము పొందిన తరువాత ఏ డిపో నందు పనిచేయుచున్న సిబ్బందికి ఆ డిపో నుండి నెలవారి బిల్లులు (టిక్కెట్ కమీషన్ పద్ధతిపై) పొందవలెను మరియు గుంటూరు జిల్లా లోని డిపోల బస్సులకు మాత్రమే టిక్కెట్లను విక్రయించవలెను. ప్రత్యేకముగా గుంటూరు-1 డిపో మరియు తెనాలి డిపో బస్సులకు మాత్రమే టిక్కెట్లను విక్రయించవలెను.

12. సెక్యూరిటీ డిపాజిట్ క్రింద నిర్ణయించబడిన రు.5,00,000/- లకు గాను టెండర్ పొందిన వారు దరావత్తు రుసుము రు.3,00,000/- మినహాయించుకొని మిగిలిన పైకమును చెల్లించవలెను.

ఇట్లు

మాలతి

పర్సనల్ ఆఫీసర్

ఏ.పి.యస్.ఆర్.టి.సి

గుంటూరు

<u>దీని ప్రతులను ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.</u>

01. జిల్లా ప్రజా రవాణాధికారి, గుంటూరు జిల్లా, గుంటూరు.

02. డిప్యూటీ సి.యం.ఇ/గుంటూరు (జోన్-3)/గుంటూరు

03. అక్కౌంట్స్ ఆఫీసరు, గుంటూరు.

04. గుంటూరు జిల్లా పరిధిలోని అన్ని బస్ స్టేషన్ లకు తగు సమాచారము నిమిత్తము.

05. మున్సిపల్ కమిషనర్, గుంటూరు మునిసిపాలిటి.